# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 41 | వరంగల్ | బుధవారం, 22 అక్టోబర్ 2025 | పేజీలు : 03




# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :**

శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద , స్నేహ శబరిష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి వరుణ్ రెడ్డి, ఎన్ సి సి గ్రూప్ కమాండర్ కర్నల్ సచిన్ అన్నారావు, కర్నల్ రవి, డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, ప్రభాకర్ రావు శ్రీనివాస్, బాలస్వామి,రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి



సభ్యుడు ఈ. వి శ్రీనివాస్ రావుతో పాటు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్. ఐలు పోలీస్ . అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు వుంచి నివాళులు అర్పించచారు.



# మహేష్ కుమార్‌తో ఝాన్సీ రెడ్డి భేటీ

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** విదేశీ పర్యటన అనంతరం.. టిపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా పలు అంశాలపై లిఖితపూర్వకంగా ఝాన్సీ రెడ్డి ఆయనకు అందజేశారు.



# పదో తరగతి పరీక్షలకు ప్రిపేర్ కావాలి

■ **జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**పాలకుర్తి వాణి, జనగామ :** ఉన్నతమైన విద్యతోపాటు పోషకాహార విలువలతో కూడిన ఆహారం, ఆరోగ్య పరిరక్షణ ముఖ్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం రఘునాథ్ పల్లి మండలంలో ని కేజీబీవీని కలెక్టర్ ఆకస్మికం గా సందర్శించారు. ముందుగా స్టాఫ్ రిజిస్టర్ ని కలెక్టర్ పరిశీలించి, ఈరోజు అటెండ్ అయిన టీచర్ల గురించి, సెలవు పెట్టిన వారి గురించి వివరాలను స్పెషల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిచెన్ లోకి వెళ్లి.. వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా.. రెసిడెన్షియల్ విద్యార్థులకు ఇచ్చిన హెల్త్ కార్డులో నమోదు చేసిన పరీక్షలకు అనుగుణంగా.. జరుగుతున్న హెల్త్ క్యాంప్ ను కలెక్టర్ పరిశీలించారు. తహసీల్దార్ ఫణి కిషోర్, కేజీవీబీ హేమ లత పాల్గొన్నారు.



# రైతులకు విత్తనాలు అందజేసిన ఎమ్మెల్యే

పాలకుర్తి వాణి, కొడకండ్ల : పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల మండల కేంద్రంలో రైతు వేదిక ప్రాంగణంలో జాతీయ ఆహార భద్రత, పోషణ మిషన్ (ప్యాడీ), జాతీయ నూనెగింజల మిషన్ (గ్రౌండ్‌నట్) కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం రైతులకు విత్తనాలను శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రైతు దేశానికి వెన్నెముక. రైతు బలంగా ఉంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. అందుకే ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా రైతులకు మద్దతుగా నిలుస్తోంది అని వారు పేర్కొన్నారు. రైతులు పండించే ప్రతి గింజకు విలువ దక్కేలా చర్యలు తీసుకుంటామని యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు. నాణ్యమైన విత్తనాల పంపిణీతో పాటు వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా దిగుబడులు పెంచడం లక్ష్యమని తెలిపారు. అలాగే రైతులు ఈ పథకాలను సమర్థవంతంగా



వినియోగించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, మద్దతు ధరలు, మరియు సాంకేతిక సాయం ద్వారా తమ వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, AMC వైస్ చైర్మన్ సాయి కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ సభ్యులు, రైతు సంఘాల ప్రతినిధులు, భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.






## అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్
# యూనియన్ ఎన్నిక

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి మండలం లో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నూతన కమిటీ పాలకుర్తి మండల కేంద్రంలో మంగళవారం ఏర్పడింది. కమిటీ గౌరవ అధ్యక్షులుగా పెంతల భిక్షం, అధ్యక్షురాలుగా వై.ఉపేంద్ర, ప్రధాన కార్యదర్శి బత్తిని శ్రావణి, ఉపాధ్యక్షులు ఘనపురం భాగ్యలక్ష్మి, సహాయ కార్యదర్శి శోభ, కమిటీ సభ్యులు విజయలక్ష్మి, నిర్మల, ధరావత్ లలిత, రజిత, ఆరూరి కవిత, రజిత ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యల పైన పోరాడుతూ కనీస వేతనం తదితర అంశాలపై పోరాటాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు.



## పాలకుర్తి మండలంలో
# కలెక్టర్ పర్యటన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** మండల ప్రజల వినియోగాలకు అనుగుణంగా సోమేశ్వర కళ్యాణ మండపం పనులు ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మంగళవారం పాలకుర్తి మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని, సోమేశ్వర కళ్యాణమంటపాన్ని (ఫంక్షన్ హాల్ ) కలెక్టర్ సందర్శించి.. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ముందుగా తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి.. పలు రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్, డి ఆర్డీ ఓ, డి పి ఓ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.





# రాములోరికి వెండి తీర్థ పాత్ర బహుకరణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండలంలోని వల్మీడీలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి భక్తుడు వెండి తీర్థ పాత్రను బహుకరించారు. పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన వీరమనేని బిక్షపతి రావు, పార్వతి దంపతుల కుమార్తె మౌనిక రూ. 27000 విలువగల వెండి తీర్థ పాత్రను ఆలయానికి బహుకరించారు. దేవస్థానం మోహన్ బాబు, జూనియర్ అసిస్టెంట్ ఓం ప్రకాష్, మోకాటి కుమారస్వామి ఉన్నారు.

# ఝాన్సీరెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** విదేశీపర్యటన దిగ్విజయంగా ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా జనగాం జిల్లా పాలకుర్తి నియోజవర్గం కేంద్రంలోని పాలకుర్తి క్యాంప్ ఆఫీసులో పాలకుర్తి నియోజవర్గం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్, పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుమారస్వామి గౌడ్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సోషియల్ మీడియా కోఆర్డినేటర్ లోడంగి అశోక్, మాజీ ఎంపీపీలు యాకసోమయ్య, కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ మదార్, ఎండి. సలీం, కాంగ్రెస్ నాయకులు భాస్కర్, అశోక్ నాయక్ తదితరులు ఉన్నారు.





# బంగాళాఖాతంలో వాయుగుండం

■ **తెలంగాణలో ఐదు రోజులు భారీ వర్షా లు**

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** తెలంగాణలో రాగల ఐదురోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఇవాళ ఉదయం అల్పపీడనంగా మారిందని పేర్కొంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ బుధవారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆ తర్వాత పశ్చిమవాయువ్య దిశగా కదిలి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. గురువారం, శుక్రవారాల్లో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని.. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో భారీ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.



## పోలీసు అమరుల త్యాగాలు

# వెలకట్టలేనివి


## సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్



**పాలకుర్తి వాణి, జనగామ :** శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా... రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్లో.. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొన్నారు. ముందుగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమం లో ASP పండరి చేతన్, ఘన్ పూర్, వర్ధన్నపేట ఏసీపీలు, రఘునాథ్ పల్లి, నర్మెట్ట, వర్ధన్నపేట, పాలకుర్తి, జనగాం సిఐలు, స్టేషన్ఘన్పూర్ ఎస్హెచ్ఓ, తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దీపావళి వేడుకలు



**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని హైదరాబాదులోని బంజారా హిల్స్ లో ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాజేందర్ రెడ్డి లు దీపావళి పండుగ వేడుకలను కుటుంబ సభ్యుల నడుమ జరుపుకున్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు, వారి కుమార్తె మాన్వి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దీపావళి పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అందరూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టర్‌ను కలిసిన

# టీజీవో నాయకులు

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ను టీ.జీ.ఓ. నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో క్రియాశీలక పాత్ర పోషించే గెజిటెడ్ అధికారులు జిల్లాను ముందు వరుసలో ఉంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఓ అధ్యక్షులు శ్రీనివాస్ కుమార్, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వరరావు, మేన శ్రీను, సంజీవరెడ్డి, భాను ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కోల రాజేష్ కుమార్, బాలరాజు, రవీందర్ సింగ్, నవీన్, కోశాధికారి రాజేష్ కుమార్, మాధవరెడ్డి, రఘుపతి రెడ్డి, జయంతి పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341